క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

నిర్మల్‌టౌన్: నిర్మల్ డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యం కోసం గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సమస్యలు, అదనపు సర్వీసులు, సలహాలు, సూచనల కోసం 9959226003 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కేజీబీవీలో బోరు



బోరును పరిశీలిస్తున్న ఏఈఈ, నాయకులు

పెంబి: మండలంలోని మందపల్లి కేజీబీవీలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు బుధవారం బోరు వేశారు. గతంలో కేజీబీవీలో నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సమస్య పరిష్కారానికి బోరు వేయించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నీల్ రెడ్డి, పాఠశాల ఎస్‌వో వీణ, మిషన్ భగీరథ ఏఈఈ విష్ణు, మందపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌రావు, నాయకులు శంకర్, గోర్ల రాజన్న ఉన్నారు.

రమేశ్ రాథోడ్ చిత్రపటానికి నివాళి



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కడెం: మండల కేంద్రంతో పాటు, మండలంలోని సారంగపూర్ గ్రామంలో బుధవారం మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ చిత్రపటానికి బీజేపీ నాయకులు, రాథోడ్ అభిమానులు నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటని, నియోజకవర్గానికి రాథోడ్ చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్, రమణారెడ్డి, మోహన్‌నాయక్, తిరుమల్, నాగేశ్, యాతం రాజు, ముల్కి కృష్ణ, రాజేశ్, శ్రీరాం, ధీరజ్, నల్గొండ, కోల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ టౌన్ 3/11కేవీ మారెమ్మ టెంపుల్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకనగర్, శాంతినగర్, శ్రీనగర్ కాలనీ, జర్నలిస్టు కాలనీ, విద్యానగర్, మంచిర్యాల చౌరస్తా, చిల్లీస్ దాబా ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. గాజులపేట్ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గాజులపేట, కొమ్ము నారాయణ రైస్‌మిల్, బైల్ బజార్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం కలుగుతుందని ఏఈ మోహన్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని 11 కేవీ ఒకటో ఫీడర్‌లైన్‌లో విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో రాహుల్‌నగర్, నిర్మల్‌రోడ్, సంతోషిమాత నగర్, పులేనగర్ ప్రాంతాల్లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ముధోల్: బ్రాహ్మణ్‌గాం 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

పాలిథిన్ కవర్లు విక్రయిస్తే చర్యలు

భైంసాటౌన్: 120 మైక్రాన్ల కంటే తక్కువ నాణ్యత కలిగిన ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్ అన్నారు. ఈ మేరకు అదనపు కలెక్టర్, భైంసా మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ సుదర్శన్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తక్కువ నాణ్యత కలిగిన 60 కిలోల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. మోతీరాం, గంగాచారి, సిబ్బంది ఉన్నారు.

టై, బెల్ట్‌లు అందజేత

ఖానాపూర్: మండలంలోని పాత ఎల్లాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 120 మంది విద్యార్థులకు పలువురు దాతలు రూ.10 వేల విలువ గల టై, బెల్ట్‌లు బహూకరించారని హెచ్‌ఎం రమాదేవి తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వాటిని అందజేశారు. గ్రామానికి చెందిన దాతలు సామ వంశీ, సామ లక్ష్మీనారాయణ, సామ శంకర్‌లు వారి తాతల స్మారకార్థం వాటిని అందజేసినట్లు పేర్కొన్నారు. రాజగంగు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి సుస్తి..!

- రెగ్యులర్ వైద్యులు కరువు
- కబ్జాకు గురవుతున్న ఆసుపత్రి స్థలం
- పట్టించుకోని అధికారులు



కుభీర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో ఇద్దరు రెగ్యులర్ డాక్టర్లు ఉండాలి. కానీ గత 10 ఏళ్లుగా రెగ్యులర్ డాక్టర్లు లేరు. ఒప్పంద ప్రతిపాదికన విధులు నిర్వహించే వైద్యులు నెలకొకరు మారుతుండడంతో తిప్పలు తప్పడం లేదు. అయితే గత కొన్నేళ్లుగా ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్ లెక్కలు సక్రమంగా లేవని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.

కబ్జా కోరల్లో..

ఆస్పత్రికి ప్రహరీ లేకపోవడంతో ఆసుపత్రి స్థలం కబ్జాకు గురవుతోంది. ఆస్పత్రి పక్కనే ఉన్న మురుగు కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వర్షాకాలంలో ఆస్పత్రిలోకి వర్షం నీరు చేరుతుంది. ఆసుపత్రి ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు దర్జాగా ట్రాక్టర్లు, జీబులు, ఆటోలు, కార్లు పార్కింగ్ చేస్తున్నారు. కొందరు ఆస్పత్రి ఆవరణలో క్రికెట్ ఆడుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల క్రికెట్ బాల్ తగిలి సీసీ కెమెరా పగలిపోయింది. ఆస్పత్రి ఆవరణలో రెండు వెల్డింగ్ షాపులు కూడా నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ప్రహరీకి ఆనుకొని కొందరు రేకులషెడ్లు వేసుకొని వ్యాపారం చేస్తుంటే, మరికొందరు అద్దెకు ఇస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్నా ఆరోపణలు విన్పిస్తున్నాయి.



ఆస్పత్రి ఆవరణలో వెల్డింగ్ షెడ్డు

ఆస్పత్రిలో ఖాళీగా పోస్టులు..

ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్ల అవసరం ఉన్నా గత పదేళ్లుగా రెగ్యులర్ వైద్యులను నియమించలేదు. మండలంలోని 9 ఆరోగ్య ఉపకేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఏడు సెకండ్ ఏఎన్‌ఎం పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి.

పట్టింపులేని పాలకవర్గం

ఆస్పత్రి అభివృద్ధికి ఒక అడ్వైజరీ కమిటీ కూడా ఉంది. దీనికి మండల ఎంపీపీ చైర్మన్‌గా ఉండగా,



కూలిన ఆసుపత్రి ప్రహరీ

సభ్యులుగా జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రభుత్వ వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఉన్నారు. వీరు ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంటుంది. కానీ గత ఐదేళ్లుగా సమావేశాలే నిర్వహించలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆసుపత్రి స్థలాన్ని కబ్జాకోరుల నుంచి విడిపించి, ఆసుపత్రికి ప్రహరీ నిర్మించాలని, రెగ్యులర్ వైద్యులను నియమించాలని మండలవాసులు కోరుతున్నారు.

అక్రమ షెడ్లు తొలగించాలి



ఆసుపత్రి ఆవరణలో కొందరు అక్రమంగా షెడ్లు వేసుకున్నారు. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిలో వాహనాలు నిలపకుండా చూడాలి. ప్రహరీ నిర్మించడంతో పాటు వైద్యులను నియమించాలి.

\- జాదవ్ పండిత్, సిర్పెల్లి

మురుగు కాల్వ శుభ్రం చేయాలి



ఆసుపత్రి ప్రహరీకి ఆనుకొని ఉన్న మురుగు కాలువపై ఉన్న అక్రమ షెడ్లను తొలగించి కాలువను శుభ్రం చేయాలి. ఆసుపత్రిలో వరద నీరు, మురికి నీరు చేరకుండా చూడాలి. ఆసుపత్రిలోని సమస్యలను అధికారులు పరిష్కరించాలి.

\- దత్తాత్రి, కుభీర్

అనేక సమస్యలు..

ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయి. ఆవరణలో కొందరు క్రికెట్ ఆడగా సీసీ కెమెరా పగిలింది. వద్దని వారిస్తున్నా ఎవరూ వినడం లేదు. భారీ వర్షం పడితే వరద నీరు ఆసుపత్రిలోకి చేరుతోంది. సిబ్బంది ఆసుపత్రికి రాలేని పరిస్థితి ఉంటుంది.

\- వసుంధర,
కాంట్రాక్ట్ వైద్యురాలు, కుభీర్

కదిలిన అధికార యంత్రాంగం

సాక్షి ఎఫెక్ట్..



హద్దు రాళ్లు తొలగిస్తున్న సిబ్బంది

సారంగపూర్: గత నెల 30న 'పుట్టగొడుగుల్లా వెంచర్లు' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అశోక్, ప్రేమలత, మండల సర్వేయర్ యోహాన్‌లు మండలంలోని జామ్, అడెల్లి గ్రామాల్లో బుధవారం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లలో హద్దురాళ్లు తొలగించారు. వెంచర్ల యజమానులకు నోటీసులు ఇచ్చి హద్దురాళ్లు తొలగించామని ఎంపీవో తిరుపతిరెడ్డి తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మహేశ్వర్ రెడ్డి

సోన్: మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 2 షాదీముబారక్, 15 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఎంపీడీవో సురేశ్, ఎంపీపీ మానసరెడ్డి, ఎంపీటీసీలు మెట్టు రాజేశ్వర్, మార మల్లవ్వ, హరీశ్ రెడ్డి, మార గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

తానూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, నాయకులు బాశెట్టి రాజన్న, మాదవ్‌రావ్ పటేల్, చంద్రకాంత్ యాదవ్, గోవింద్ రావ్ పటేల్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని 61వ జాతీయ రహదారిపై కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు బుధవారం దహనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ హిందువులను హింసావాదులుగా, తీవ్రవాదులుగా వర్ణించారని విమర్శించారు. హిందువులకు ఆయన క్షమాపణ చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు సాగర్, నరేందర్, మండల అధ్యక్షుడు అర్జున్ ఠాకూర్, సవీన్, దత్తురాం, లక్ష్మణ్, మహేశ్, సాయికృష్ణ, రవీందర్, రాజు, గంగారాం పాల్గొన్నారు.

ఆర్థిక భారం తగ్గించాలి



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పెంబి: గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు నిధుల కొరత వలన సొంత డబ్బులు ఖర్చు చేసి పనులు చేయిస్తున్నారని దీంతో ఆర్థిక భారం పడుతుందని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో రత్నాకర్ రావుకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలకు కొద్ది నెలలుగా నిధులు రావడం లేదని దీంతో ఇబ్బందిగా ఉందని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. విక్రమ్ రాజ్, శ్రీనివాస్, రాజీవ్ వర్మ, రవీందర్, రజిత, రజినీ, మమత, చంద్రకాంత్, చంద్రశేఖర్, రాకేశ్, సౌజన్య తదితరులు ఉన్నారు.

కుంటాల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవో ఎంఏ రహీంకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో సొంత డబ్బులు ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు.

బాసర ట్రిపుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక



ధనుంజయ్



దినేశ్



స్నేహ



లోకేష్

కుంటాల: బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన విద్యార్థుల జాబితాను బుధవారం విడుదల చేశారు. కుంటాల ఆదర్శ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. బి.ఐశ్వర్య, జి.గజ్జవ్వ, డి.అక్షిత్, కే.ధనశ్రీ, ఎం.ఋషి కుమార్, బి.శరధృతిక, కే. మణిజశ్రీ, ఎస్.కే.అద్నాన్, వై.నందిని, ఎస్.రాము, కే.త్రిశూల్, సీహెచ్.స్వాతి ఎంపిక కాగా వీరిని డీఈవో రవీందర్ రెడ్డి అభినందించారు.

తానూర్‌లో..

తానూరు: మండలంలోని బోరిగాం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసరలోని ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తెలిపారు. పాఠశాలకు చెందిన ధనుంజయ్, సీహెచ్ దినేశ్, సీహెచ్ స్నేహ ఎంపికయ్యారని పేర్కొన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్ల ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.లోకేష్ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించినట్లు హెచ్‌ఎం వెంకన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ బుధవారం విడుదల చేసిన మొదటిదశ ప్రొవిజనల్ జాబితాలో లోకేష్ చోటు పొందినట్లు పేర్కొన్నారు.

మస్కాపూర్ విద్యార్థులు..

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో పదోతరగతి చదివిన గుమ్ముల గ్రీష్మసాయి, పస్పుల సాహితి, గుర్నాతం అబిజ్ఞ, భరద్వాజ, జక్కుల గౌతమ్, మగ్గిడి సిద్దార్థ, వశిష్ట, ఎంపికయ్యారు.

సంక్షిప్త వార్తలు

టీచర్లకు శిక్షణ ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన నాలుగో బ్యాచ్ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల పాటు శిక్షణ కొనసాగనుంది. సూపర్‌వైజర్లు శ్రీలత, నిర్మల, శ్యామల తదితరులు ఉన్నారు.

పాఠశాల సందర్శన

ముధోల్: మండల కేంద్రం ముధోల్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ పాఠశాలను ప్రత్యేకాధికారి రాథోడ్ సుదర్శన్, ఎంపీడీవో రాములునాయక్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో పలు సూచనలు చేశారు. వంట గది, భోజనం పరిశీలించారు. ఎంపీవో అమీర్‌ఖాన్, ఏపీవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉద్యోగికి సన్మానం

సారంగపూర్: స్థానిక పీహెచ్‌సీలో ఎంఎన్‌వోగా పనిచేసి పదోన్నతి పొందిన నేరేళ్ల మధుకర్‌ను బుధవారం స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేదవ్యాస్ ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించారు. హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణమోహన్‌గౌడ్, సరస్వతి, ఫార్మాసిస్టు సంతోష్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయులకు..

భైంసాటౌన్: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గం వైపు నడిపే ఉపాధ్యాయులను గౌరవించుకోవాలని కౌన్సిలర్ చందూలాల్ అన్నారు. పట్టణంలోని పిప్రి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయనను ఘనంగా సన్మానించారు. పోతాజీ పటేల్, మోహన్‌రావ్ పటేల్, చొండి రాజేశ్వర్, మోహన్, కాలనీవాసులు, విద్యార్థులు ఉన్నారు.

బాలిక కుటుంబానికి ఆర్థికసాయం

కుభీర్: కుభీర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గటక పల్లవి(14) ఇటీవల వైద్యం వికటించి మృతిచెందగా బాధిత కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయులు రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ప్రధానోపాధ్యాయులు జంగిలి సాయన్న, ఉపాధ్యాయులు గంగారాం, విజయ్‌కుమార్, సట్ల గంగాధర్ ఉన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

పదవీకాలం ముగియనున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. దస్తురాబాద్ మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరై ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజాసేవ చేయాలన్నారు. - సాక్షి నెట్‌వర్క్



దస్తురాబాద్: సన్మానిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కుంటాల: సన్మానిస్తున్న అధికారులు



ఖానాపూర్: సన్మానిస్తున్న అధికారులు



సోన్: మండల కేంద్రంలో..



సారంగాపూర్‌లో..



తానూరులో..



నిర్మల్‌రూరల్: సన్మానిస్తున్న అధికారులు



లక్ష్మణచాందలో..



పెంబి: సన్మానిస్తున్న అధికారులు



దస్తురాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సోన్ ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న గోపి

సోన్: సోన్ మండల నూతన ఎస్సైగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం పోలీస్ స్టేషన్‌లో పని చేసిన కే.గోపి బదిలీపై వచ్చారు. ఈమేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రవీందర్ నిర్మల్ జిల్లా టౌన్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు



కల్లూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుంటాల: పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టారీత్యా చర్యలు తప్పవని ఎస్సై నారాయణ్ సింగ్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కల్లూర్ గ్రామంలోని హోటల్, దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. పిల్లలచే పనులు చేయిస్తే యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద పిల్లలు బిక్షాటన చేస్తూ కనిపిస్తే 1098 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. భైంసా డివిజన్ బాల న్యాయ సలహాదారు షేర్ నరేందర్, కానిస్టేబుల్ రాందాస్, అనుప్రియ, హరీశ్, రమేశ్, సామాజిక కార్యకర్త మమత, 108 సిబ్బంది కవిత, వీడీసీ చైర్మన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి



డ్రెయినేజీ పరిశీలిస్తున్న డీఎల్పీవో

దస్తురాబాద్: గ్రామాలలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని డీఎల్పీవో రమేశ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలంలోని పెర్కపల్లె, ఆకొండపేట, మున్యాల గ్రామ పంచాయతీలలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ డ్రెయినేజీలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామాల్లోని డంపింగ్‌యార్డు, నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.